17 వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,4 మార్చి 2024

సిఎం జగన్‌కు మళ్లీ మద్దతు ఇవ్వాలి : ఆళ్లనాని

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు నియోజ కవర్గం 4వ డివిజన్‌లో కార్పొరేటర్ డింపుల్ రిషి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ ఉపముఖ్య మంత్రి,జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ఆళ్లనాని పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఉపయోగించుకున్న కుటుం బాలు ఆయనకు మళ్లి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు,డిదేశీ శ్రీనివాస్,నూకపెయి సుధీర్ బాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరసు చిరంజీవి,క్లస్టర్1 ప్రెసిడెంట్ సుంకర చంద్రశేఖర్, క్లస్టర్ 3 ప్రెసిడెంట్ మంచెం మైబాబు,కోఆప్షన్‌సభ్యులు,కార్పొరేటర్లు, 4వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

శివాలయానికి టివి బహూకరణ

టి.నరసాపురం, మేజర్ న్యూస్: శివాలయానికి శ్రీ సాయి సూర్య విద్యా సంస్థల అధినేత కంచర్ల పవన్ కుమార్ ఆదివారం టి వి బహూకరిం చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మిల రమేష్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో రద్దీగా వుండే సమయంలో భక్తులు పూజా కార్యక్రమాలు బయటనుండి తిలకించేందుకు టివి ఉపయోగపడుతుంది అన్నారు. టివి బహూకరించిన పవన్ కుమార్ ను ఆలయ కమిటీ తరుపున అభినందించారు. అనంతరం ఆలయ పూజారి వినయ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండం ఆదిత్య కుమార్, బండ్రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే ధ్యేయం

జిల్లాలో 1,91,466 మంది పిల్లల కోసం 1755 కేంద్రాలు
చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్‌న్యూస్ : పోలియో రహిత సమాజమే మన ధ్యేయమని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఆదివారం ఏలూరు తాపీ మేస్త్రీ కాలనీ లోని 2వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు అందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. కొన్ని ఏళ్ళుగా దేశంలో పోలియో కేసులు నమోదు కావడం లేదని ఆ పరంపరను ఇలాగే కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం సుమారు 1.91 లక్షల పిల్లల కోసం 2.39 లక్షల డోసులు సిద్ధం చేశారని తెలిపారు.

జిల్లాలో మంది 0-5 ఏళ్ల వయసు1,91,466 చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. వీరిలో గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు 1,40,175 మంది, పట్టణ ప్రాంతాలకు చెందినవారు 32,447 మంది, గిరిజన ప్రాంతాలకు చెందినవారు18,844 మంది ఉన్నట్లు వివరించారు. మొత్తం 2,39,400 డోసులను సిద్ధంగా ఉంచామన్నారు. వ్యాక్సిన్ వేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో 1251 ,పట్టణ ప్రాంతాల్లో 153 గిరిజన ప్రాంతాల్లో 305,ట్రాన్సిట్46 మొత్తం 1755పోలియో వ్యాక్సిన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో 76, మొబైల్ టీమ్స్, 152 మొబైల్ వ్యాక్సిన్ బృందాలను సిద్ధం చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, తదితర చోట్ల కూడా పోలియో వ్యాక్సిన్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. 175 మంది సూపర్‌వైజర్లను నియమించామన్నారు. ఆశా కార్యకర్తలతో కలిపి 7347 మంది వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు వీరికి అదనంగా అంగన్‌వాడీ, ఐకేపీ, డ్వాక్రా తదితరాలకు సంబంధించిన సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. మార్చి 4 ,5, తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తామని, వ్యాక్సిన్ వేయించుకోకుండా ఇంకా మిగిలిపోయిన చిన్నారులకు ఈ రోజుల్లో ఇవ్వడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి డీఎంహెచ్ వో డా.ఏస్.శర్మిష్ఠ, మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ, డిసిహెచ్ ఎస్ పాల్ సతీష్, డిఐఓ నాగేశ్వరరావు హెల్త్ ఆఫీసర్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యం కోసమే
పోలియో చుక్కలు
-జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్

భీమవరం,మేజర్‌న్యూస్ : జిల్లాలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంగురించిజిల్లా కలెక్టరుసుమిత్‌కుమార్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుచున్నదని, 2 పోలియో చుక్కలు వల్ల పిల్లలకు బంగారు జీవితం అందించిన వారమవుతామని తెలిపారు. 5 సంవత్సరాలలోపు 1లక్ష85వేల953 మంది పిల్లలు ఉన్నారని గుర్తించి వారికి నేడు నిర్వహించిన కార్యక్రమం ద్వారాపోలియో చుక్కలు వేయడం విజయవంతంగా జరిగిందన్నారు.20 మండలాలు,6 పురపాలక సంఘం పరిధిలో 5వేల260అధికారులు,సిబ్బంది పనిచేయటం జరిగిందన్నారు. 1,315 పబ్లిక్ బూత్‌లు, 45 మొబైల్ బూత్‌లు,34 ట్రాన్సిస్ట్ బూత్‌లను ఏర్పాటుచేసి 5,520 మంది వ్యాక్సినేటర్లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 181 రూట్లకు గాను ఒక్కొక్క వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో ప్రతి పోలియో కేంద్రం నందు నలుగురు సిబ్బంది ఉంటారని,జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతంలోను,ఆర్టీసీబస్టాండ్‌లోను, రైల్వేస్టేషన్స్‌లోను,మురికి వాడలోను ఇటుక బట్టీల వద్ద పనిచేసే చోట్ల పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏ కారణాల వల్ల అయినా ఆదివారం పోలియో చుక్కలు వేసుకోని మిగిలిన పిల్లలకు సోమవారం,మంగళవారం 2 రోజులు ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్ళి పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.ఈరోజునిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 1,85,953 మంది చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేయవలసి ఉండగా 1,81,565 మంది చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేసి 97.64 శాతం జిల్లా లక్ష్యం సాధించడం అయింది.

రెండో విడత టిడిపి - జనసేన
జాబితా కోసం ఉత్కంఠత !

ఉమ్మడి ప.గో. జిల్లాలో ఒక్క సీటు పైన స్పష్టత లేదంటూ నిరాశలో జనసైనికులు
పార్లమెంటరీ స్థానాలపైన స్పష్టత కరువు

ఏలూరు, సూర్యబ్యూరో: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 15 అసెంబ్లీ,2 పార్లమెంటరీ నియోజకవర్గాలకు సంబంధించి తొలి విడత టిడిపి ు జనసేన ఉమ్మడి తొలి జాబితాలో తెలుగుదేశం పార్టీ 7అసెంబ్లీ స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. జనసేన పార్టీ మాత్రం ఒక్కసీటుపైన స్పష్టతఇవ్వలేదు. దీనతో జనసైనికులు తీవ్ర నిరాశ, నిస్పృహలు కనిపిస్తున్నాయి. చివరకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి భీమవరం నుండి పోటీ చేస్తానని చెప్పి, మళ్లీ ఆ స్థానంపై తర్జనభజన పడుతున్న వార్తలతో జనసేనలో గందరగోళ వాతావరణం కనిపిస్తోంది. ఒకవేళ అక్కడ నుండి పవన్ కళ్యాణ్ పోటీ చేయకపోతే జనసేనలో చేరి తాను పోటీ చేస్తానని తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు ప్రకటించిన విషయం విధితమే. మరోవైపున తెలుగుదేశంలో ఉద్దండులైన సీనియర్ నాయకులు, పార్టీకి వెన్నుముకగా నిలిచే మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు పేరు కూడా తొలి జాబితాలో లేకపోవడం వారి అనుచరులలో నిరాశతోపాటు ఉత్కంఠత కనిపిస్తోంది. వైసీపీ నుండి వచ్చిన ఎమ్మెల్యే కు నూజివీడు స్థానం ముందుగా ప్రకటించి, పార్టీ సీనియర్ నేతలకు ప్రాధాన్యత ఇవ్వక పోవడాన్ని వారి కార్యకర్తలు తట్టుకోలేకపోతున్నారు. దీనికి తోడు సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు మరింత గందరగోళానికి దారితీస్తున్నాయి. చింతమనేని ప్రభాకర్, గన్ని వీరాంజనేయులు కు సీట్లు రావడం అనివార్యమే అయినా జరుగుతున్న ఆలశ్యాన్ని కొందరు భరించలేకపోతున్నారు.ఇక జనసేనలో ఏం జరగబోతుందో, ఎన్ని సీట్లు కేటాయిస్తారో, ఆ సీట్లు ఎవరికి ఇస్తారో తెలియక,రకరకాల ఊహాగానాలతో, చర్చల మీద చర్చలతో, భరించలేని ఉత్కంఠతతో జనసేన ుటిడిపి 2 వ జాబితా ఎప్పుడు విడుదలవుతుందోనని ఎదురుచూస్తున్నారు. మరోవైపున అధికార వైసీపీ అభ్యర్థులు ఇప్పటికే ప్రజల్లోకి వెళుతున్నారు. టిడిపి ుజనసేన మిగిలిన ఎనిమిది స్థానాలు, అందులో జనసేన కు ఎన్ని సీట్లు ఇస్తారో అని ఎదురుచూస్తున్నారు. ఇక జిల్లాలోని 2 పార్లమెంటరీ స్థానాలపై కూడా స్పష్టత లేదు. వైసిపి ఏలూరుకు కారుమూరి సునీల్, నరసాపురం కు గూడూరి ఉమాబాల అనే ఇద్దరు బీసీ నాయకులను్రకటించింది.వారు ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు.అయితే ప్రతిపక్ష పార్టీలో రోజులు గడిచే కొలది రకరకాల పేర్లు బయటకు వస్తున్నాయి. ఏదిఏమైనా తెలుగుదేశం ు జనసేన ఉమ్మడి 2 వ జాబితా వెలువడితేనే ఉత్కంఠతకు తెరపడుతుంది.

పోలియో నిర్మూలన అందరి బాధ్యత.. ఎంపీపీ సోనీ

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు జరుగుతున్న పోలియో నిర్మూలన ప్రజలందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ మైలబత్తుల సోనీ అన్నారు. మండలంలోనిరుస్తుంబాధ మండవారి గరువు, గాది వారి తోట తదితరచోట్ల ఆదివారం జరిగిన పల్స్ పోలియో శిబిరాల్లో ఆమె పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సోనీ మాట్లాడుతూ రెండు చుక్కలతో నిండు నూరేళ్లు బ్రతకవచ్చునని తల్లిదండ్రులు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడంలో అశ్రద్ధ వహించొద్దు అన్నారు. మంగళ గుంట పాలెం, మండవానిగురువు తదితరచోట్ల జరిగిన పోలియో చుక్కల శిబిరాల్లో గ్రామ సర్పంచ్ బందెల భారతి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలోనే పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వాలు అత్యధిక కృషి చేస్తున్నట్లు, ప్రజా నీకమంతా వినియోగించుకోవాలన్నారు. పంచాయతీ ఉప సర్పంచ్ ఎడ్లపల్లి కాశి అన్నపూర్ణ వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులు తాకట్టు - ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సచివాలయాలను రూ 370 కోట్లకు తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులను తాకట్టు పెడతాడని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు.ఆయనను ఆదివారం యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం అమలు జరపాలని, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరణ చేసి పెన్షన్, గ్రాడ్యుటి సౌకర్యాలు అమలు జరిగేలా టిడిపి, జనసేన కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని వినతి పత్రం ఇచ్చారు . ఇటీవల వైసిపి ప్రభుత్వం జిపిఎస్ విధానం అమలకు ప్రకటించినప్పటికీ అది కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానమేనన్నారు. దీనివల్ల ఏమాత్రం లాభం లేకపోగా ఉండదని ఎమ్మెల్యే రామానాయుడుకు నాయకులు వివరించారు. కనీసం తాము దాచుకున్న పిఎఫ్ సొమ్మును అవసరానికి ఇవ్వడం లేదని,తనకు నిల్వ రూ 25లక్షలు ఉన్నప్పటికీ మా పిల్లల పిల్లలకు పెట్టుకున్న ఇవ్వలేదని, వడ్డీకి అప్పు చేసి చేయాల్సి వచ్చిందని యూనియన్ నాయకుడు రాంభద్రం తెలిపారు.దీనిపై ఎమ్మెల్యే రామానాయుడు స్పందిస్తూ జగన్‌ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు

దాచుకున్న సొమ్మునే అవసరానికి ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని విమర్శించారు. రాష్ట్రంలో పక్క సచివాలయాలను ప్రారంభిస్తూ మరోపక్క తాకట్టు పెడుతుందన్నారు. రాబోయే టీడీపీ,జనసేన కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్ని రకాలుగా మేలు జరగడంతో పాటు పాత పెన్షన్ విధానం అమలు జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు, కే ఎస్ ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులు
ప్రభుత్వ విప్ ముదునూరి

నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో గ్రామ సచివాల యం,వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలు మొదటగా మన నియోజకవర్గంలోనే పూర్తిచేసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు. ఆదివారంమండలంలోని లిఖితపూడి గ్రామంలో 20.80 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, 21 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకుసర్పంచ్ పోతురాజు వరలక్ష్మిఅధ్యక్షత వహించారు. ఈ సభలో ముదునూరి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోనూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఈ ఐదేళ్ల కాలంలో పూర్తి చేసుకున్నామని కోట్లాది రూపాయలతో అధునాతన భవనాలు నిర్మించామని అన్నారు. ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, మండల ఉపాధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీటీసీ చిన్నం వెంకట్రావు, చప్పలసూర్యప్రకాశరావు,తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇంటి స్థలహక్కుపత్రాల (దస్తావేజులు) పంపిణీ చేసారు.

మోగనున్న టిడిపి -జనసేన విజయ శంఖారావం

నా కుటుంబ సభ్యులు ఎవరూ రాజకీయాల్లోకి రావట్లేదు
దెందులూరు అంటే చింతమనేని - చింతమనేని అంటే దెందులూరు

పెదవేగి, మేజర్‌న్యూస్: శంఖారావం కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక కృషి చేయాలని, సూపర్ 6 పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని రూపొందించారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన దెందులూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా పలువురు టిడిపి, జనసేన నాయకులు మాట్లాడుతూ దెందులూరు నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎక్కడా రాజీ పడకుండా కృషి చేసిన నాయకుడు చింతమనేని అని, అలాంటి నాయకుడు మరొకరు లేరని, దెందులూరు నియోజకవర్గంలోని గ్రామగ్రామాలు చింతమనేని గెలుపు కోసం, ఎమ్మెల్యేగా ఆయన రాకకోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఓటర్ల లిస్ట్ పరిశీలనపై బూత్ ఇంచార్జులు,, కన్వీనర్లు సహా ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని అన్నారు.చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవాలని చూసి ఎవరూ అపోహ పడి, అధైర్య పడొద్దని, తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాలకు రారని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు అంటే చింతమనేని అని, చింతమనేని అంటే దెందులూరు అని, రాజకీయాల్లో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని వచ్చిన వ్యక్తిని అని, నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ, సీనియర్ నాయకులు ఉప్పల పాటి రామ్ ప్రసాద్, తాతా సత్యనారాయణ, పరసా వెంకట రావు, జనసేన రాష్ట్ర సెక్రటరీ ఘంటసాల వెంకట లక్ష్మి, పార్లమెంటరీ సెక్రటరీ మోరు శ్రావణి, సైదు సత్యనారాయణ, మండల పార్టీల అధ్యక్షులు నంబూరి నాగరాజు, బొప్పన సుధా, మాగంటి నారాయణ ప్రసాద్(మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, సహా సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ సెక్రటరీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సెక్రటరీ లు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇంచార్జీ లు, బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా 'చంద్రబాబు'

- ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

నూజివీడు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి ఒక్క చంద్రబాబు వల్లే సాధ్యం అవుతుందని పెనమలూరు శాసన సభ్యులు కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఆదివారం నూజివీడు నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు మలిశెట్టి జగదీష్ అధ్యక్షతన జరిగింది. ముసునూరు,అగిరిపల్లి, చాట్రాయి,నూజివీడు, పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు, అనుమానాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల ఈ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో తిరోగమనలో ఉందని అన్నారు. రాష్ట్రం లక్షలాది కోట్ల అప్పుల పాలు అయిందని విమర్శించారు. రాష్ట్ర సర్వతో ముఖ్ అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా నూజివీడు సీటు కేటాయించారని చెప్పారు. టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్వాతనేని గంగాధర్ రావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అట్లూరి రమేష్, నూతక్కి వేణు, అక్కినేని చందు, మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా,చాట్రాయి మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, అగిరిపల్లి మండల అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరావు, ముసునూరు మండల పార్టీ అధ్యక్షులు దేవినేని డాలారామ్ జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య బాల రాముని దర్శనానికి ప్రత్యేక రైలులో
200 మంది రామ భక్తులు
- ఏలూరు రైల్వే స్టేషన్ నుండి వెళ్తున్న వారికి స్వీట్లు పంచిన గారపాటి చౌదరి, సిని గేయ రచయిత అనంత శ్రీరామ్

ఏలూరు,మేజర్‌న్యూస్: అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడిని దర్శించుకునే రామభక్తుల కోసం మోడీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అస్తా ప్రత్యేక రైలులో ఏలూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 200 మంది భక్తులు అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. విజయవాడ నుండి అయోధ్య ధామ్ కు వెళుతున్న ఈ ప్రత్యేక రైలులో ఏలూరు రైల్వే స్టేషన్ నుండి వెళ్తున్న 200 మంది భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అడిగి తెలుసుకున్నారు. బాలరాముని దర్శనానికి వెళ్తున్న భక్తులకు ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ తో కలసి గారపాటి చౌదరి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మించాలనే 500 సంవత్సరాల పోరాటం, 100 సంవత్సరాల న్యాయ పోరాటం ఫలించి భవ్యమైన దివ్యమైన రామ మందిరం నిర్మాణం పూర్తి అవ్వటంతో బాల రాముని దర్శనానికి జిల్లా నుంచి 200 మంది భక్తులు వెళ్తున్నారని, కొద్దిరోజుల క్రితం తొలి బ్యాచ్‌గా 200 మంది అయోధ్యకు వెళ్లి రావటం జరిగిందన్నారు. అయోధ్యకు వెళుతున్న జిల్లా వాసుల ప్రయాణం శుభప్రదంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన దాన భాస్కర్, దెందులూరు నియోజకవర్గ గుమ్మడి చైతన్య, భీమడోలు మండల అధ్యక్షులు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నేత గుడాల గోపి

పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక అడబాల గార్డెన్స్ లో వైసిపి సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు కుమారు డుగుణ్ణం సుభాష్ రిసెప్షన్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గుడాల శ్రీహరి గోపాలరావుపౌర సరఫరా వినియోగదారుల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు,ఎమ్మెల్సీకవురు శ్రీనివాస్, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ నరసాపురం పార్లమెంటరీ అభ్యర్థి గూడూరి ఉమా బాలా తదితర కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

'చిన్నం'కు పలువురి మద్దతు

నూజివీడు,మేజర్ న్యూస్ : త్వరలో జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్యకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది.నూజివీడు మండలం మర్రిబంధం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పుట్టి నాగ మల్లేశ్వర రావు త్వరలో జరుగుతున్న ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్యకు మద్దతు ప్రకటించారు. ఆదివారం నూజివీడు లోని కార్యాలయం లో చిన్నం రామకోటయ్య నాగ మల్లేశ్వరరావు కు శాలువా కప్పి ఆహ్వానించారు. ఆయన తన అనుచరులతో చిన్నం రామకోటయ్య కు మద్దతు ప్రకటించారు. చిన్నం రామకోటయ్య విజయానికి కృషి చేస్తానని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నం రామకోటయ్య మద్దతుదారులు ధారా సుందర్రావు, కేజీయా, దుర్గారావు పాల్గొన్నారు.

1369 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో 15 బూత్‌లలో 1369 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని డాక్టర్ గాయత్రి తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 98 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసామని సోమవారం 24 బృదాలుగా ఇంటికి ఇంటికి వెళ్లి మిగిలి పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేనున్నట్లు తెలిపారు. అలాగే రాచన్నగూడెం పిహెచ్సి పరిధిలో 513 మంది పిల్లలకు గాను 499 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్య అధికారులు కె దివ్య ఎం రాఘబిందు తెలిపారు. మిగిలిన వారికి మరుసటి రోజు వేయనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరాజు, ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మానవత సేవలు ఆదర్శనీయం

భీమడోలు శాఖ నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తున్న శాసనసభ్యులు

భీమడోలు ,మేజర్‌న్యూస్ : సేవా కార్యక్రమాల్లో భాగంగా నూతన ఆవిష్కరణల ప్రవేశానికి స్వచ్ఛంద సేవా సంస్థ మానవత చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శప్రాయమని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు అన్నారు. భీమడోలు లో గ్రామపంచాయతీ కేటాయించిన 300 గజాల స్థలంలో సంఘ సభ్యులు ,దాతలు ,అభిమానులు ఇచ్చిన సుమారు 30 లక్షల రూపాయల విరాళాలతో నిర్మించిన మానవత భీమడోలు శాఖ కార్యాలయ భవనాన్ని ఆ సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి తో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. భీమడోలు శాఖ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తమ సిఫార్సు మేరకు శాఖ కార్యాలయ నిర్మాణానికి స్థలానికి కేటాయించిన భీమడోలు సర్పంచ్ సునీత మాన్సింగ్ ఆధ్వర్యంలోని పంచాయతీ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇదే క్రమంలో మానవత జిల్లా డైరెక్టరీ, భీమడోలు రీజనల్ డైరెక్టరీ లను ఆయన ఇతర ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు మానవత జెండా ఆవిష్కరణలో సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవత చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శవాలను భద్రపరిచే ఫ్రీజర్లను ఉచితంగా అందజేయడం ద్వారా దూర ప్రాంతాల్లో ఉండే చనిపోయిన వ్యక్తి కుటుంబాలకు వ్యక్తి అంతిమ సంస్కారాలలో ఆలస్యంగా సైతం పాల్గొనే అవకాశం లభించిందన్నారు. తాజాగా భీమవరం శాఖ ఫ్రీజర్ తో పాటు అంబులెన్స్ ను అనుసంధానం చేసే వాహనాన్ని సమకూర్చడం ద్వారా అత్యవసర వైద్య సేవలు ఉచితంగాను సకాలంలోనూ అందజేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ తరహా నూతన ఆవిష్కరణలను ఇతర శాఖలు సైతం అమలు చేయాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. దీనికి అదనంగా ప్రతిభ పేద విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు, కొందరు విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు మానవత చేస్తున్న చొరవ తో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. దీనికోసం జిల్లాస్థాయిలో విద్యా నిధి పేర కోట్లాది రూపాయల నిధులను సభ్యుల సహకారంతో సమకూర్చి దానిపై వచ్చే అదనపు ఆదాయం ద్వారా విద్యార్థులను ప్రోత్సహించటం శ్లాఘనీయమన్నారు . సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి శాఖ లక్షలాది రూపాయల వ్యయంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రభుత్వ వైద్యశాలలో పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ముందుకు రావడం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం కెరియర్ గైడెన్స్ తరగతులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల భావి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసేందుకు సహకరిస్తుందని అభినందించారు.

ఈ తరహా కార్యక్రమాలు చేపడుతున్న మానవత భీమడోలు శాఖకు తన వంతు సహాయ, సహకారాలు నిరంతరంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు మానవత సభ్యులు మాట్లాడుతూ, మానవతా సేవలు రాష్ట్ర పరిధిలోని 110 మండలాల్లో కొనసాగుతున్నాయన్నారు. ఉత్తమ సమాజ స్థాపన మానవత చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వారు వివరించారు. స్థానికంగా మానవతవి ద్యావ్యాప్తికి, ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించటం, పేదవిద్యార్థులను ఆదుకోవడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇదే క్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సైతం సహకరిస్తుందని వివరించారు. ప్రస్తుతం నిర్మించిన భీమడోలు శాఖ కార్యాలయం జిల్లా స్థాయి సమావేశాలు సైతం నిర్వహించుకునేందుకు అనువుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మానవత జిల్లా మరియు మండల డైరెక్టర్ల బోర్డు, కార్యవర్గ సభ్యులతో పాటు భీమడోలు జెడ్పిటిసి తుమ్మగుంట భవాని రంగా, మండల పరిషత్ అధ్యక్షుడు కనమాల రామయ్య, పాల్గొన్నారు.

రెండు చుక్కలతో పోలియో నివారణ

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం, మేజర్‌న్యూస్ : రెండు చుక్కలతో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆదివారంపట్టణములో జరిగిన 40 బూత్ లలో ఉదయం 7.00 గం.లకు కొప్పర్తి వేణుగోపాలరావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు పల్స్ పోలియో కార్యక్రమము జరిగినది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుపాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ ఈకార్యక్రమని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం పోలియోరహిత దేశంకానీ కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉంది మళ్లీ తిరిగి రావచ్చు. మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దు అన్నారు. పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వండిపోలియో పై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడండిఅన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలోని ఏడో వార్డులో జరిగిన పల్స్ పోలియో కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, 24వ వార్డులో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నానీలు పాల్గొ ని పోలియో చుక్కలు వేశారు.

పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

పాలకొల్లు,మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి వైసిపి గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియోపై నిరంతర విజయమని భారతదేశం పోలియో రహిత దేశం కానీ కొన్ని దేశాల్లో ఇప్పటికీ పోలియో ఉంది మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని పోలియో మందును ప్రతిసారి ఇవ్వండి పోలియో పై విజయం సాధించండి ఆదివారం నుంచి మూడు రోజులు వరకు ఈ కార్యక్రమం వైద్యాధికారులు నిర్వహిస్తారు తప్పకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్తపల్లి

మొగల్తూరు,మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు ఆదివారం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం మోడీ, నరసాపురం మండలం దర్భరేవు తదితర గ్రామాల్లో వివాహ శుభకార్యాలలో పాల్గొన్నారు. ఆయన వెంటయాదవ రెడ్డి మహేష్ తదితరులు ఉన్నారు.

ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్‌లో పవన్ కుమార్‌కు స్వర్ణం

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు స్థానిక ఎన్ఆర్ పేట రామ్ లక్ష్మణ్ జిమ్ సెంటర్ నందు వ్యాయామ ఉపాధ్యాయుడు బైరెడ్డి లక్ష్మణరావు ఆధ్వర్యంలో తర్ఫీదు పొందిన కోడూరు పవన్ కుమార్ కేరళలో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో ఛాంఎ యన్ అండ్ ఛాంపియన్ షిప్‌లో ఏలూరుకు మొట్టమొదటిసారిగా స్వర్ణ పథకం సాధించాడు.పవన్ కుమార్‌ను మాజీ ఉప ముఖ్య మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) అభినందించారు. వారికి బాడీ బిల్డింగ్ వ్యాయామంలో తర్ఫీదు ఇచ్చిన బైరెడ్డి లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కేరళ, తమిళనాడులో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలలో వరుసగా విజేతగా నిలిచారని కొనియాడారు. ఓవరాల్‌గా ఛాంపియన్ అండ్ ఛాంపియన్గా నిలిచి స్వర్ణ పతకం సాధించిన క్రీడాకారుల్ని పలువురు అభినందనలు తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, రిజ్వాన్, సన్నీ రాయుడు, దాసరి రత్నకుమార్, పృథ్వి, బదిరెడ్డి రాంప్రసాద్, సతీష్, శ్రీను, దుంపల్లి బాలయ్య, గొంతిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్‌డిజికే స్కూల్‌లో పల్స్ పోలియో

ఏలూరు, మేజర్‌న్యూస్ : స్థానిక ఆంధ్ర రత్న దుగ్గిరాల మున్సిపల్

హైస్కూల్ ఆవరణలో స్కూల్ పూర్వ విద్యార్థులు సంఘం సభ్యులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేశారు. ఈ కార్యక్రమంలో గొంతిన రామకృష్ణ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం వాడ వాడల అందరికీ అందుబాటులో ఉండేలాగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలోపే.వెంకటేశ్వర, సతీష్ కుమార్, సాయి గోపాల్, నాగయ్య, క్రాంతి కుమార్, సత్యనారాయణ, కె .రాజేష్, ప్రతాప్ రాజ్, ప్రకాష్,ఏ . రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం తరలింపు

మండవల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మండవల్లి గ్రామంలోని ప్రధాన సెంటర్లో 33 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయబడిన ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అ%శే%బెడ్కర్ విగ్రహాని రోడ్డు విస్తరణలో భాగంగా మార్చవలసి వచ్చింది.ఈ విగ్రహాన్ని మరోచోటకు మార్చే కార్యక్రమంలొ ఆదివారం అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి వారి ఆధ్వర్యంల్లో డీజే సౌండ్ సిస్టంతో,తీన్మార్ డప్పుల వాయిద్యాలతో జై భీమ్ నినాదాలతో కోలాహలంగా ఘనంగా నిర్వహించారు.విగ్రహం క్రేన్ సహాయంతోపైకి లేపేముందు,అసోసియేషన్ అధ్యక్షుడు కె.శాంత రాజు, సిహెచ్ విజయ్ బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాజ్యాంగ ప్రస్తావన(పీఠిక)ను,రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని,అది మన బాధ్యత అని తెలియజేస్తూ, ఓటర్ ప్రతిజ్ఞను గౌరవఅధ్య క్షుడు ఎల్.ఎస్.భాస్కరరావు,జి. గాంధీ చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అసోసి యేషన్ కార్యవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,యూత్ సంఘాలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనసేన పార్టీలోనే ఉంటాను

– కార్యకర్తల,నాయకులు సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు

ఏలూరు,మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ నుండి సీటు ఆశించడం అనుకున్న రీతిలో అది రాకపోవడం కొంత ఆవేదనకు గురి చేసినప్పటికీ జనసేన పార్టీని వీడేది లేదని ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి గానే కొనసాగుతానని కార్యకర్తల సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు తెలియ జేశారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తరపు నుండి కచ్చితంగా మనకు ఉన్నత పదవులు వస్తాయని కార్యకర్తలకు రెడ్డి అప్పల నాయుడు భరోసాను ఇచ్చారు. కొన్ని పార్టీలు జనసేన పార్టీ నాయకుల్ని తమ పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నాలు చేస్తున్నారు. జనసేన పార్టీ అధిష్టానం నుంచి మరో రెండు రోజుల్లో పిలుపు వస్తుందని,అనంతరం మనం మన కార్యచరణను తెలియజేస్తామని కార్యకర్తలకు సూచించారు.

కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని ఎప్పుడూ అండగా ఉంటానని రెడ్డి అప్పలనాయుడు భరోసాని ఇచ్చారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీని వీడేది లేదని జనసేన పార్టీ ఇన్చార్జిగానే కొనసాగుతానని కార్యకర్తలకు తెలియజేశారు. కార్యకర్తల సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్,జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు హాజరయ్యారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

: పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ

పెనుగొండ,మేజర్‌న్యూస్: పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెనుగొండ పంచాయతీ సర్పంచ్ నక్క శ్యామలసోని అన్నారు .ప్రాథమిక వైద్య కేంద్రాల నందు ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు వైద్య అధికారులతో కలిసి ఆమె పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా నక్క శ్యామల సోనీ మాట్లాడుతూ పోలియో చుక్కల కార్యక్రమాన్ని పకడ్బందీగా అన్ని వైద్య కేంద్రాల్లో స్కూలు అంగన్వాడి కేంద్రాల్లో సచివాలయంలో కూడా ఏర్పాట్లు చేసి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం గర్వించదగ్గ విషయం అని ఆమె అన్నారు. స్థానిక పంచాయతీ, బస్టాండ్, గ్రామ కచేరి,వేంద్ర వారి వీధి, స్కూల్, జడ్పీ హై స్కూల్, రామచంద్రరావు పేట, రాజగూడెంలో పిల్లలకు ఫోలియో చుక్కల వేసే కార్యక్రమంప్రారంభించారు.చిన్నారులు ఎవరు కూడా పోలియో బారిన పడకూడదనే ఉద్దేశంతోనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేయించడం వల్ల వివిధ వ్యాధులు దరిచేరకుండా చేయవచ్చన్నారు.కనుక ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేయించాలని నక్క శ్యామలసోనిసూచించారు. ఈకార్యక్రమంలో, వైద్య అధికారులు, సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవరంలో పల్స్ పోలియో కార్యక్రమం

కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్: కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామంలో గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు ఏలేటి చిన్న తుక్కయ్య ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం జరిగినది. గ్రామ సర్పంచ్ చిన్న తుక్కయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు(విస్సు బాబు) పాల్గొని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ వారు, ఐసిడిఎస్ శాఖవారు, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పార్థసారథి గృహప్రవేశం



నూజివీడు మేజర్‌న్యూస్ : తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి, పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి ఆదివారం నాడు నూజివీడులో గృహప్రవేశం చేశారు. స్థానిక రాజీవ్ సర్కిల్ సమీపంలో నివాసము అంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించే భవనానంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సారథి దంపతులు గృహప్రవేశ కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలవరం మండలంలో పలుచోట్ల పల్స్ పోలియో



పోలవరం,మేజర్‌న్యూస్ : పోలవరం మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాలు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతం గా కొనసాగుతున్నాయి. పోలవరం మండలంలో గూటాల , కొత్త పట్టిసీమ , పట్టిసీమ, పోలవరం, ఇటుకలకోట, వింజరం, చేగొం డపల్లి, ప్రగడపల్లి, జిల్లేల్లగూడెం, కోండ్రుకోట, ఎల్‌అండ్‌టి పేట పంచాయతీలలో ఎల్లండిపేట వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహించారు. ఐదేళ్ల లోపు పసి వారికి అంగన్వాడి, ఆశ , వైద్య ఆరోగ్యశాఖ కార్యకర్తలు సిబ్బంది పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా వింజరం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ఎల్లండిపేట పరిధిలో 26, వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 28 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని, అంగన్వాడీ సెంటర్లు ,సబ్ సెంటర్లు, బస్టాండ్లు,ప్రాథమిక పాఠశాలలలో పోలియో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలవరం మండల వైసీపీ కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, ఉపసర్పంచ్ కోరసిక శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మంగినకొండ పల్స్ పోలియో కార్యక్రమాలను పలుచోట్ల ప్రారంభించారు.

గుండుగొలనులో పల్స్ పోలియో

భీమడోలు ,మేజర్ న్యూస్: గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నూరు శాతం పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టామని వైద్యురాలు డాక్టర్ కె.శ్రీలక్ష్మి తెలిపారు. ఆదివారం కార్యక్రమం చేపట్టనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని వైద్యురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సున్నానుంచి ఐదు సంవత్సరాల మధ్య వయసులైన 3,626 మంది పిల్లలు ఉన్నట్టు గుర్తించామన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు 34 బూత్ లను ఏర్పాటు చేసామన్నారు. 136 మంది సిబ్బంది నియామకం చేశామన్నారు. వీరికి అదనంగా భీమడోలు రైల్వే స్టేషన్, భీమడోలు బస్టాండ్ లో అదనపు బూత్ ల ఏర్పాటు జరిగిందన్నారు. హై రిస్క్ ఏరియాలలో పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక సంచార బృందం ఒకదానిని ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల మూడో తేదీన అర్హులైన పిల్లలు గల ప్రతి కుటుంబీకులు తమకు సమీపంలోని పోలియో బూతులకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించుకోవాలని కోరారు. ఆ తర్వాత క్రమంలో ఈనెల 4,5వ తేదీల్లో కార్యక్రమానికి ప్రత్యేకించిన సిబ్బంది ఇంట ింటికీ వెళ్లి సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు చుక్కలు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేస్తే వివరించారు కార్యక్రమంలోప్రాథమికఆరోగ్యకేంద్రంసిబ్బందిమురళి పాల్గొన్నారు.

శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి సేవలు అభినందనీయం

భీమడోలు,మేజర్‌న్యూస్ : దివ్యాంగుల సంక్షేమానికి సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి, గుండుగొలను సేవలు అభినందనీయమని, ఏలూరు కు చెందిన జె.ఎం.ఆర్ వైద్యశాల చైర్మన్ జంపన మార్రాజు అన్నారు. నెలవారీ కార్యక్రమంలో భాగంగా సేవా సమితి యాజమాన్యం ఆదివారం గ్రామానికి చెందిన 55 మంది దివ్యాంగులకు బియ్యం, పండ్లు ,ఇతరాలు అందజేశారు. వీటిని జెఎంఆర్ వైద్యశాల యాజమాన్యం సమకూర్చింది. వైద్యశాలకు చెందిన వైద్యులు ప్రముఖ యూరియాలజిస్ట్ డాక్టర్ జంపన శివ సత్యనారాయణ రాజు దివ్యాంగులకు వైద్య సేవలు అందించారు. వారికి సలహాలు, సూచనలు తెలియజేశారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన శ్రీ విద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీ విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి అభివృద్ధి కోరుతూ గ్రామస్తుల నుంచి తాము సేకరించిన రూ. 2.50 లక్షలు, పాఠశాల యాజమాన్యం అందించిన రూ. 50 వేలతో విరాళంతో కలిసి మొత్తంగా మూడు లక్షల రూపాయలను చెక్కు రూపంలో వైద్యులు డాక్టర్ జంపన శివ సత్యనారాయణ రాజు చేతుల మీదుగా సేవా సమితి యాజమాన్యానికి అందజేశారు. విద్యార్థుల వితరణను పలువురు

కొనియాడారు. వీరిని చైతన్యపరిచిన శ్రీ విద్యాలయ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. దివ్యాంగులకు నెలవారీ రేషన్ అందజేసిన దాతలను సేవా సమితి యాజమాన్యం సత్కరించారు. కార్యక్రమంలో దాట్ల రామకృష్ణంరాజు, పి శ్యామల రాజు, జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సీని దర్శకులు తోట రవి పాల్గొని సేవా సమితికి తన వంతు సహకారాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు.